# మా సింహంపిల్ల

శ్రీమతి ప్రాతూరి లక్ష్మమ్మగారు

మాసింహమును ఒకరోజు నేను నావిట్లో కూర్చుని పిలిచేను. 'సింహం నీపేరేమిటిరా?' అన్నాను. 'నాపేరా? నాపేరుసింహం' అన్నాడు. 'ఆకాదు. నీపేరు సింహంపిల్ల' అన్నాను. 'కాదుకాదు నాపేరు సింహమే'అన్నాడు. నాకు సింహంనోట్లోనుంచివచ్చే ప్రతిమాట చాల ముద్దువస్తూయుంటుంది. చివరకు సింహంయేడ్చినా నాకెంతో ఆనందంగాయుంటుంది. ఆతెల్ల ముఖము, ఆచక్రములవంటికళ్లు, కొంచెంఎర్రగావున్న జుట్టు, చిన్నక్రాపింగు, యిటు అటు దొంగచూపులు చూస్తూ యేమీపురాకపోయినా తెప్పించుకోవలెనని ప్రయత్నముచేయుచున్న మాసింహంపిల్ల ముఖము చూస్తె నేనేలాంటిస్థితిలోయుంటానో నాకే తెలియదు. అందువల్ల నాకేమీ తోచనప్పుడల్లా సింహాన్ని పిలిచి నీపేరు సింహంపిల్లఅంటాను. కాని సింహంపిల్లా అనడానికి వప్పుకోడు సింహం. అక్కడనుంచి మొదలు పెడతాడు తనముద్దులపంచాంగం. 'నిన్ను తాతయ్య యేమని పిలుస్తారురా?' అన్నాను. 'నన్ను తాతయ్య సింహము అంటాడు'అన్నాడు. 'నిన్ను అమ్మ యేమని పిలుస్తుంది?' 'అమ్మనన్ను నరసింహమూర్తిఅంటుంది.' 'చూడు, నాన్న యేమని పిలుస్తాడు?' 'నాన్న నన్ను దొరాఅంటాడు' 'చూడు, సింహం నేనునిన్ను ఏమని పిలుస్తానురా?' సింహం యిటుఅటు దొంగచూపులు చూచి 'నన్ను సింహంపి......ల్లా అంటావు' అని నావళ్లోపడుకుని నవ్వటం మొదలుపెట్టేడు. మేమంతాకడుపుబ్బేటట్టు నవ్వేము. మేమున్న చోటికి సింహంబామ్మవచ్చింది. 'సింహం మీనాన్ననితీసుకుంటాను. నాది మీనాన్న'అంది. నావళ్లోనవ్వుతుపడుకున్న సింహం సింహంపిల్లలాగు లేచింది దౌర్జన్యంగాను. 'అయి వద్దు వద్దు నువ్వు చీతక్కయ్య నాన్ననిటీసుకో'అన్నాడు. కాదు 'మీనాన్ననేతీసుకుంటాను' అంది బామ్మ. 'వద్దు బామ్మ వద్దు'అనిబామ్మకేసి చిన్నచూపుచూశాడు. ఆచూపుతోనే బామ్మ లొంగిపోయి సింహమును తనదగ్గరకు లాక్కుని రెండుముద్దులు బహుమతియిచ్చింది. మా సింహం యేడుపుయెక్కడ వినపడ్డాసరె తాతగారు యెంతజపంలోవున్నా పిలచి ఒకపీట వేసి యెదురుగుండా కూర్చోపెట్టుకుంటారు. ప్రతిరోజు సింహం ప్రొద్దున్నలేచి పళ్లుగిల్లు తోముకుని యెంతచలికాలమైనా తండ్రితో చన్నీళ్లస్నానంచేస్తాడు. వాళ్లమ్మలేవడం ఆలస్య



సింహంపిల్ల, వ్యాసకర్త్రి.

మయితే అరివాణం, ఉద్దరిణా, విభూదిపండు తండ్రిపీటవద్ద పెడతాడు. తండ్రి పారాయణ చేసుకునె పుస్తకాలు తీసుకొస్తాడు. ఒకపీటవేసుకొని విభూదిపండికట్లుపెట్టుకొని బాసినపెట్టేసుకుని తను ఒకఉద్దరిణ పంచపాత్రనీళ్లు పెట్టుకొని తండ్రితోసమంగా పంచపాత్రలో నీళ్లన్ని తాగుతు కూర్చుంటాడు. తండ్రిజపం ఆలశ్యమగుతే అల్లరిమొదలుపెడతాడు. వీడల్లరిచూచి తండ్రి కోప్పడుతాడనివాళ్లమ్మ 'సింహం చూడు కొబ్బరికాయపట్టుకెళ్లినాన్నగార్కియ్యి' అంటుంది. అక్కడినుంచి గబ గబ పరుగెత్తుకువెళ్లి పడమటింటిలో తట్టలోవున్నకొబ్బరికాయఒకటి పట్టుకువస్తాడు. నాన్నదగ్గర పెడతాడు. కాస్సేపువూరుకుంటాడు. నాన్నజపం అప్పటికికాదు. ఆపళంగా తండ్రిపక్కనునుంచొనిచూస్తాడు. అప్పటికీ పలకరించకపోతె తనచెయ్యిఒకటి తండ్రిమెడమీదవేసి ఒకచేత్తో గడ్డంపుచ్చుకొని 'నాన్నోయి! నాన్న! పలకవేంపడకవేమెనాన్న, గొబ్బడికాయకొట్టవె' అంటాడు. వాళ్లనాన్నయికవీడిచేతిలో పడలేక అప్పటికింకా జపంపూర్తి కాకపోయినా కొబ్బరికాయకొట్టి నై వేద్యంపెట్టి నాల్గుముక్కలు వీడికిపెట్టిపంపుదామనుకుంటాడు. కాని సింహంవూరుకోడు. తండ్రిని నీవుకూడాతినవెఅంటూ తనచిన్నచేతులతో తండ్రినోట్లో పెడితె యికసింహంపిల్లచేతుల్లోనుంచి తప్పించుకోలేక నవ్వుకుంటూ సింహంను యెత్తుకొని గొబ్బరిముక్కలునమలుతు తండ్రికొడుకులు ఉదయంయెనిమిదిగంటలయ్యేటప్పటికి బయిటకువస్తారు. మాసింహంకబుర్లవల్ల వాళ్లనాన్న, బాబాయి తమప్రయాణపు అడావడిలో సర్దుకోకుండా మరచినవి జ్ఞాపకమొస్తూయుంటాయి. సింహానికి బాబాయిఅంటె చాల ప్రేమ. బాబాయి ఒకరోజు జరూరుపనిమీద ప్రయాణమయి సూటుబూటువేసుకు వెడుతున్నాడు. సింహంగబగబవచ్చినిలవేసాడు. 'బాబాయి! నాకుడబ్బుయియ్యవు? కాని డబ్బు యియ్యవు?' అని మూలుగుతునుంచున్నాడు. అప్పుడు బాబాయి తన నాల్గుజేబులు వెతుక్కున్నాడు. కానిమనిపర్సులేదు. సింహంనిలవేసినందుకు అదివర్కువిస్సుక్కున్నా ఇప్పుడుసంతోషించి మోటారుఅందదేమో అని అడావిడిగావున్నా చిక్కిందిసింహంపిల్లచేతులోకనుక యింట్లోకివెళ్లిపర్సుతీసుకొచ్చి సింహానికి కానిఇచ్చేడు. సింహం తూరీగలాగపరుగెత్తుకెళ్లి పిల్లలందరికి చూపించేడు. చీమలబారులాగ అంతా బాబాయినిచుట్టేశారు. అందరికీ తలో డబ్బు యిచ్చి యింకొకటి యింకొకటిఅని కొసురుతున్నపిల్లలను వదల్చుకు యివతలపడ్డాడు. ఒక బారెడుదూరంవెళ్లేటప్పటికి బొజ్జాడించుకుంటూదొర్లుకుంటూ సీతయ్య పరుగెత్తుకువచ్చింది. 'నాకేవి నాన్నడబ్బులు' అంది. కానిఇచ్చేడు. సీతక్కయ్యతృప్తిపడలేదు. చిన్న మొత్తువేసాడు. సీతయ్యాచూడు 'నీకు దవసంకావాలా చామంతిపువ్వులా' అన్నాడు. సీతక్కయ్యముఖంవికసించింది. 'నాకు రెండూకావాలి నాన్న' అంది. 'సరె నీకురెండూతెస్తాగాని ప్రస్నుకి చెప్పకు వెళ్లు' అన్నాడు. ఒకపరుగునవెళ్లిపిల్లలతో ఆటలలో పడింది. ఇవాళ మోటారు అందుతుందా లేదా అన్నసంశయంతో త్వరగావెళ్లేడు బాబాయి.

—ఈవ్యాసముయొక్క మొదటిభాగము మేమాసమున ప్రచురింపబడినది.